# Nee Prashnalu Neeve Song Lyrics

Nee prashnalu neeve
Evvaro badhulivvarugaa
Nee chikkulu neeve
Evvaroo vidipincharugaa

Ye gaalo ninnu tharumuthunte allarigaa
Aagaalo ledho theliyadhante chelladhugaa

Padhi nelalu thanalo
Ninnu mosina ammainaa
Apudo ipudo kanane kananu antundhaa

Prathi kusumam thanadhe
Anadhe virise kommainaa
Gudiko jadako saaganampaka untundhaa

Bathukante badi chadhuvaa
Bharatlyrics.com
Anukunte athi suluvaa
Porapadinaa padinaa jaalipadadhe
Kaalam manalaagaa

Oka nimisham koodaa
Aagipodhe nuvvochhedhaakaa

Alalundanu kadaledhani
Adigendhuke thelivundhaa
Kalalundani kanulevani
Nithyam nidharomandhaa

Gathamundhani gamanichani
Nadireyiki repundhaa
Gathi thochani gamanaaniki
Gamyam antoo undhaa

Valapedho vala vesthundhi
Vayasemo atu thosthundhi
Gelupante edho intha varaku
Vivarinche rujuvemundhi

Sudilopadu prathi naava
Chebuthunnadhi vinalevaa

Porabaatuna chejaarina
Tharunam thirigosthundhaa
Prathi pootoka putagaa
Thana paatam vivaristhundhaa

Mana kosame thanalo thanu
Ragile ravi thapananthaa
Kanumoosina tharuvaathane
Penu cheekati chebuthundhaa

Kadatherani payanaalenni
Padadhosina pranayaalenni

Ani thirigeshaayaa charitha putalu
Venuchoodaka urike vethalu
Thama mundhu tharaalaku smruthula chithulu
Andhinchaala premikulu

Idhi kaadhe vidhi raatha
Anukodhem edhureetha

Padhi nelalu thanalo
Ninnu mosina ammainaa
Apudo ipudo kanane kananu antundhaa

Prathi kusumam thanadhe
Anadhe virise kommainaa
Gudiko jadako saaganampaka untundhaa

Bathukante badi chadhuvaa
Anukunte athi suluvaa
Porapadinaa padinaa jaalipadadhe
Kaalam manalaagaa

Oka nimisham koodaa
Aagipodhe nuvvochhedhaakaa.

*More Lyrics from [Kotha Bangaru Lokam]*

BHARAT lyrics

# నీ ప్రశ్నలు నీవే Lyrics in Telugu

నీ ప్రశ్నలు నీవే
ఎవ్వరో బదులివ్వరుగా
నీ చిక్కులు నీవే
ఎవ్వరూ విడిపించరుగా

ఏ గాలో నిన్ను తరుముతుంటే అల్లరిగా
ఆగాలో లేదో తెలియదంటే చెల్లదుగా

పది నెలలు తనలో
నిన్ను మోసిన అమ్మైనా
అపుడో ఇపుడో కననే కనను అంటుందా

ప్రతి కుసుమం తనదే
అనదే విరిసే కొమ్మైనా
గుడికో జడకో సాగనంపక ఉంటుందా

బతుకంటే బడి చదువా
అనుకుంటే అతి సులువా
పొరపడినా పడినా జాలిపడదే
కాలం మనలాగా

ఒక నిమిషం కూడా
ఆగిపోదే నువ్వొచ్చేదాకా

అలలుండని కడలేదని
అడిగేందుకే తెలివుందా
కలలుండని కనులేవని
నిత్యం నిదరోమందా

గతముందని గమనించని
నడిరేయికి రేపుందా
గతి తోచని గమనానికి
గమ్యం అంటూ ఉందా

వలపేదో వల వేస్తుంది
వయసేమో అటు తోస్తుంది
గెలుపంటే ఏదో ఇంత వరకు
వివరించే ఋజువేముంది

సుడిలోపడు ప్రతి నావ
చెబుతున్నది వినలేవా

పొరబాటున చేజారిన
తరుణం తిరిగొస్తుందా

Bharatlyrics.com
ప్రతి పూటొక పుటగా
తన పాఠం వివరిస్తుందా

మన కోసమే తనలో తను
రగిలే రవి తపనంతా
కనుమూసిన తరువాతనే
పెను చీకటి చెబుతుందా

కడ తేరని పయనాలెన్ని
పడదోసిన ప్రణయాలెన్ని

అని తిరిగేశాయా చరిత పుటలు
వెనుజూడక ఉరికే వెతలు
తమ ముందు తరాలకు స్మృతుల చితులు
అందించాల ప్రేమికులు

ఇది కాదే విధి రాత
అనుకోదేం ఎదురీత

పది నెలలు తనలో
నిన్ను మోసిన అమ్మైనా
అపుడో ఇపుడో కననే కనను అంటుందా

ప్రతి కుసుమం తనదే
అనదే విరిసే కొమ్మైనా
గుడికో జడకో సాగనంపక ఉంటుందా

బతుకంటే బడి చదువా
అనుకుంటే అతి సులువా
పొరపడినా పడినా జాలిపడదే
కాలం మనలాగా

ఒక నిమిషం కూడా
ఆగిపోదే నువ్వొచ్చేదాకా.

---

More Lyrics from Kotha Bangaru Lokam